వైఎస్ భాస్కర్ రెడ్డి అరెస్ట్‌పై నిరసన

ప్రొద్దుటూరు : వైఎస్ భాస్కర్‌రెడ్డి అరెస్టుకు నిరసనగా ఆదివారం స్థానిక పుట్టపర్తి సర్కిల్‌లో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డితోపాటు పార్టీ నాయకులు నల్లకండువాలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. సీబీఐ విచారణ తీరు ఏకపక్షంగా సాగుతోందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, ఏపీపీఎస్సీ సభ్యుడు నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ల ఇన్‌చార్జి కల్లూరు నాగేంద్రారెడ్డి, పట్టణ సచివాలయాల కన్వీనర్ల ఇన్‌చార్జి కాకర్ల నాగేశారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీపీ శేఖర్ యాదవ్, వైస్‌ఎంపీపీ ఆసం దస్తగిరిరెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కేఎంఆర్, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టిబాబు, కోనేటి సునంద, వైఎస్సార్‌సీపీ ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల కన్వీనర్లు మార్తల ఓబుళరెడ్డి, రాజారాంరెడ్డి, రాజుపాళెం మండల సచివాలయాల కన్వీనర్ల ఇన్‌చార్జి వెలవలి శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు వెంకటసుబ్బారెడ్డి, ఇర్ఫాన్ బాషా, జిలాన్, గరిశపాటి లక్ష్మీదేవి, సత్యం, వార్డు ఇన్‌చార్జిలు నూరి, హిదాయత్, దొరసానిపల్లె సర్పంచ్ మునివర ఈశ్వరమ్మ, ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణరెడ్డి, తొగటవీరక్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ రమణయ్య, టౌన్‌బ్యాంకు చైర్మన్ కుమార్‌రెడ్డి, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ భాస్కర్‌రెడ్డి అరెస్టు ఓ కుట్ర

మైదుకూరు : సీఎం వైఎస్ జగన్ కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే కుట్ర పూరితంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డిని అరెస్టు చేయించారని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరోపించారు.సీబీఐ వైఎస్ భాస్కర్‌రెడ్డిని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మైదుకూరులో ఆదివారం వైఎస్సార్‌సీపీ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని రాయల కూడలి నుంచి కడప రోడ్డులోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. సీబీఐకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ ప్రభుత్వ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ వివేకానంద రెడ్డి హత్యతో ఎలాంటి సంబంధం లేని భాస్కర్‌రెడ్డిని సీబీఐ అరెస్టు చేయడం శోచనీయమన్నారు. సీబీఐ ఏకపక్షంగా వివేకానంద హత్యను విచారణ చేస్తోందని ఆరోపించారు. వైఎస్ భాస్కర్‌రెడ్డిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బి.మఠం ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర మాట్లాడుతూ వివేకా హత్యను సీఎం జగన్ కుటుంబంపై రుద్దడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐబీసీ డైరెక్టర్ డి.గంగాధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, దువ్వూరు, చాపాడు, ఎంపీపీలు జయచంద్రారెడ్డి, లక్షుమయ్య, మైదుకూరు వైస్ ఎంపీపీ ఊటుకూరు రఘురామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మూలె సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు వీవీ స్వామి, ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, ఇడగొట్టు శేషు, గోశెట్టి లక్షుమయ్య, అగ్రహారం సొసైటీ చైర్మన్ రాఘవరెడ్డి, బీఎల్ రఘురామయ్య, జేష్టాది రవి, వీరారెడ్డి, షౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.



బద్వేలులో మానవహారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ, పార్టీ శ్రేణులు

వైఎస్‌భాస్కర్‌రెడ్డి అరెస్టు అప్రజాస్వామికం ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి

బద్వేలు అర్బన్ : వైఎస్సార్‌సీపీ పులివెందుల ఇన్‌చార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డిని సీబీఐ అధికారులు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి అన్నారు. అరెస్టును నిరసిస్తూ ఆదివారం స్థానిక నెల్లూరు రోడ్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ బూత్‌కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, అడా చైర్మన్ గురుమోహన్, సివిల్ సప్‌లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ సుందర్‌రామిరెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారు శీనయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాలక్ష్మీదేవి, వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గోపాలస్వామి, సాయికృష్ణ, మున్సిపాలిటీ, ఆయా మండలాల కన్వీనర్లు పోలిరెడ్డి, యద్దారెడ్డి, సి.బాషా, రామకృష్ణారెడ్డి, మల్లికార్జునరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీలు చిన్నపోలిరెడ్డి, దావీదు, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రొద్దుటూరులో మహిళా నేతల నిరసన



మైదుకూరులో నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

భాస్కర్‌రెడ్డి అరెస్టు తగదు

బద్వేలు : వైఎస్ భాస్కర్‌రెడ్డి అరెస్టు తగదని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి సలహాదారు నాగార్జునరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

క్లుప్తంగా

జాతరకు విరాళం



రూ.50వేలు ఇస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి

ప్రొద్దుటూరు : స్థానిక ఆరో వార్డు పరిధిలోని ఎర్రన్న కొట్టాలులో ఆదివారం జరిగిన జాతర కార్యక్రమానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి రూ.50వేలు ఆర్థిక సహాయం అందించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ఈ డబ్బును వార్డు కౌన్సిలర్ జయంతి, వార్డు ఇన్‌చార్జి సురేష్, ఎమ్మార్పీఎస్ నాయకుడు సుధాకర్ సమక్షంలో మాజీ కౌన్సిలర్ ఎర్రన్నకు అందించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మంచాల మదన్‌కుమార్, శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కొర్రపాడులో నాకా బందీ



కొర్రపాడులో గడ్డివాముల్లో సోదాలు చేస్తున్న ఎస్‌ఐ, పోలీసులు

రాజుపాళెం : మండలంలోని కొర్రపాడు గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున రాజుపాళెం ఎస్‌ఐ రాజగోపాల్ తమ సిబ్బందితో నాకా బందీ చేశారు. ముందుగా కల్లాల్లోని గడ్డి వాముల్లో, కొంత మంది ఇళ్లల్లో, అనుమానిత ప్రాంతాల్లో సోదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు నాకాబందీ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని చెప్పారు. ఏఎస్‌ఐ సుబ్బారెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక లక్ష్యా కార్డియాక్, కంటి ఆస్పత్రిలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. ప్రతి నెలా మూడో ఆదివారం పేద ప్రజలకు ఉచితంగా కంటి, గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని డాక్టర్ శ్రీనాథరెడ్డి, డాక్టర్ హరిత తెలిపారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు చేయడంతో పాటు ఈసీజీ, గుండె స్కానింగ్ చేసి చికిత్స, సూచనలు ఇచ్చినట్లు డాక్టర్ శ్రీనాథరెడ్డి చెప్పారు. డాక్టర్ హరిత 34 మంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి చికిత్స అందించారు.

మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడిగా చెన్నయ్య



చాపాడు: మాల మహానాడు మైదుకూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా బిర్రు చెన్నయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు బిర్రు నెల్సన్ కుమార్ నియమక ఉత్తర్వులు జారీ చేశారు. దువ్వూరు మండలం పెద్ద జొన్నవరం గ్రామానికి చెందిన చెన్నయ్య మాట్లాడుతూ.. తనను నియోజకవర్గ స్థాయి అధ్యక్షుడి ఎన్నిక చేయడంపై జిల్లా కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. దళితుల అభ్యున్నతికి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

విద్యకు సాయం



కుటుంబానికి నగదును అందచేస్తున్న ఎంపీపీ, జిల్లా సమగ్రశిక్ష ప్రాజెక్టు అధికారి

కడప ఎడ్యుకేషన్ : అన్నదానం ఆకలిని తీర్చితే విద్యాదానం కుటుంబానికి, సమాజానికి వెలుగునిస్తుందని జిల్లా సమగ్రశిక్ష ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి, బి.మఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి, స్వచ్ఛంద సేవకుడు జమాల్ అన్నారు. కడప నగరం నబికోటలో టైలరింగ్ పనిచేసుకుని జీవనం సాగించే శ్రీనివాసులరెడ్డి అనే వ్యక్తి క్యాన్సర్ వ్యాధి బారినపడి గతేడాది ఏప్రిల్‌లో మృతి చెందాడు. దీంతో చార్టెడ్ అకౌంట్ చదువుతున్న ఆయన కుమారులిద్దరికి చదువుకు ఆర్థికంగా ఇబ్బంది ఏర్పడింది. విషయం తెలుసుకున్న బిమఠం మండల అధ్యక్షుడు చిలేకాంపల్లె వీరనారాయణరెడ్డి, జిల్లా సమగ్రశిక్ష ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి, బద్వేల్ పట్టణ స్వచ్ఛంద సేవకుడు జమాల్ ముందుకొచ్చి ఆదివారం ఆ కుటుంబానికి రూ.30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. బద్వేల్ పట్టనానికి చెందిన శ్రీదర్‌కుమార్‌రెడ్డి, ప్రవీణ్, సంగీతం టీచర్ సుగునాకర్ పాల్గొన్నారు.

నేడు కన్వీనర్లతో ఎమ్మెల్యే సమావేశం

ప్రొద్దుటూరు : జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి సంబంధించి సోమవారం ఉదయం 9 గంటలకు స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు మండల వార్డు సచివాలయాల కన్వీనర్ల ఇన్‌చార్జి కల్లూరు నాగేంద్రారెడ్డి తెలిపారు. సమావేశానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు హాజరు కావాలని ఆయన కోరారు.

కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

మైదుకూరు : మైదుకూరులోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ప్రవేశం కోసం అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వై.విజయ ఒక ప్రకటనలో తెలిపారు. హైస్కూల్‌లో 6వ తరగతి 40 సీట్లు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపీసీ 40 సీట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, బీపీఎల్ వర్గానికి చెందిన వారు, తల్లిదండ్రులు లేని అనాథలు దరఖాస్తు చేసుకోవలని వివరించారు. ఏప్రిల్ 30 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

మక్కా మసీదులో ఇఫ్తార్ విందు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక ఆర్ట్స్ కాలేజి రోడ్డులోని మక్కా మసీదులో ఆదివారం రాత్రి టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు కుతుబుద్దీన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు వడ్డించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లేల లింగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టీడీపీ పట్టణాధ్యక్షుడు ఈవీ సుధాకర్ రెడ్డి, టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ముక్తియార్, సీఎం సురేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అల్లాడుపల్లెలో రేషన్ కోసం ఎదురుచూపులు

చాపాడు : రెవెన్యూ అధికారులు, ఎండీయూ ఆపరేటర్ నిర్లక్ష్యం కారణంగా మండలంలోని అల్లాడుపల్లె గ్రామంలో పేద ప్రజలకు రేషన్ సరకులు అందలేదు. అల్లాడుపల్లె పంచాయతీలో నిత్యావసర సరకులు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. గత మూడు నెలలుగా గ్రామంలో రేషన్ సరకులు పంపిణీ సక్రమంగా జరుగలేదు. ఈ నెలలో ఇప్పటి వరకూ సరకులు ఇవ్వకపోవటం ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఫిబ్రవరిలో రేషన్ షాపును తనిఖీ చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్, మండల రెవెన్యూ అధికారులు నిలువలలో వ్యత్యాసం ఉన్న కారణంగా రేషన్ డీలర్‌పై క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు నోటీసులు ఇచ్చారు. కానీ రేషన్ షాపుపై 6–ఏ కేసు నమోదు చేయకుండానే వీఆర్‌ఏ భద్రకు రేషన్ బాధ్యతలు అప్పగించారు. అప్పటి వరకూ సవ్యంగా జరిగిన రేషన్ పంపిణీ మూడు నెలలుగా అస్తవ్యస్తంగా మారింది. రేషన్ పంపిణీపై జరుగకపోవడంపై రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంతమ్మను వివరణ కోరగా.. ఎండీయూ ఆపరేటర్ నిర్లక్ష్యం కారణంగా సరకులు పంపిణీలో జాప్యం జరిగిందని, రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో సరకులు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఘనంగా వీరేశలింగం పంతులు జయంతి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆదివారం ప్రముఖ సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి కందుకూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రచయిత జింకా సుబ్రహ్మణ్యం, అధ్యాపకుడు డాక్టర్ పంజగల మధుసూధన్‌బాబు, శ్రీనివాసులరెడ్డి, విజయమోహన్‌రెడ్డి, రామచంద్ర, శ్రీనివాసులు, నాగేశ్వరరావు, వేమనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కందుకూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం

మాజీ సైనికుల సంఘం పట్టణాధ్యక్షుడిగా బాల వీరారెడ్డి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక ఎన్జీఓ హోంలో ఆదివారం మాజీ సైనికుల సంఘం పట్టణాధ్యక్షుడి ఎన్నిక జరిగింది. 150 మంది మాజీ సైనికులు ఈ ఎన్నికల్లో పాల్గొనగా 83 ఓట్లతో ఎస్.బాలవీరారెడ్డిని అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాలవీరారెడ్డి మాట్లాడుతూ మాజీ సైనికుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మూడేళ్ల పాటు ఈయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఎన్నికల అధికారులుగా కెప్టెన్ జయరాముడు, వైబీయూఎస్ రెడ్డి, శ్రీనివాసులు వ్యవహరించారు. కార్యక్రమంలో మాజీ సైనికులు ఏపీ పీరయ్య, సాంబశివారెడ్డి, రమేష్‌బాబు, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాలవీరారెడ్డికి నియామక పత్రం అందచేస్తున్న ఎన్నికల అధికారులు

ప్రచార భేరిలో సీపీఐ, సీపీఎం నాయకులు

ప్రొద్దుటూరు : సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో 'మోదీని గద్దెను దింపండి – దేశాన్ని కాపాడండి' ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలో, మండలంలోని తాళ్లమాపురం, మూలవారిపల్లెలో సీపీఐ నాయకులు ప్రచారం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాస్, డీజిల్, పెట్రోలు ధరలు, రోడ్డు ట్యాక్స్ పెంచిందని వారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యుడు చంద్రశేఖర్, ఏరియా కార్యదర్శి సుబ్బరాయుడు, పట్టణ సహాయ కార్యదర్శి షరీఫ్, సమితి సభ్యుడు ప్రతాప్, సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యానారాయణ, ఏఐవైఎఫ్ నాయకులు విక్రమ్, సునీల్ పాల్గొన్నారు.



పన్నుల ప్రభావం గురించి వివరిస్తున్న నేతలు

జిరాఫీ చెస్ రిపబ్లిక్ ట్రోఫీ పోటీలు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక వైఎంఆర్ కాలనీలోని జిరాఫీ చెస్ అకాడమిలో మూడవ పాఠశాలల జిరాఫీ చెస్ రిపబ్లిక్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 32 పాఠశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. విజేతగా టీవీఆర్ హైస్కూల్ జట్టు నిలిచింది. విజేతలకు ట్రోఫీ, క్రీడాకారులకు మెడల్స్ ఆర్‌వీఎస్ యువశక్తి సోషల్ సపోర్టు ట్రస్టు వారు బహుకరించారు. కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల సంఘం నాయకుడు బాలసుబ్బారెడ్డి, జేవీవీ రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్‌రెడ్డి, మురుకూటి సేవా ట్రస్టు చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, ఎస్ఎస్ అక్షయ సేవా సమితి అధ్యక్షుడు భరద్వాజరెడ్డి పాల్గొన్నారు.



ట్రోఫీని అందుకుంటున్న క్రీడాకారులు

జార్జిరెడ్డి స్ఫూర్తితో ఉద్యమిద్దాం

కడప ఎడ్యుకేషన్: విప్లవ విద్యార్థి నాయకుడు, ఫిజిక్స్ గోల్డ్‌మెడల్ పీడీఎస్‌యూ వ్యవస్థాపకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి నేటి యువతకు ఆదర్శం అని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న అన్నారు. ఆదివారం కడపలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జార్జిరెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంకన్న మాట్లాడుతూ నేడు నరేంద్రమోదీ ప్రభుత్వం విద్యా సంస్కరణల పేరుతో విశ్వ విద్యాలయాలలో అశాస్త్రీయ భావజాలాలను, మత చాంధస్సును ప్రోత్సహిస్తుండడం దారుణమన్నారు. నేటి యువత, విద్యార్థి సంఘ నాయకులు జార్జిరెడ్డి స్ఫూర్తితో యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పీడీఎస్‌యూ అన్నమయ్య జిల్లా నాయకులు స్వరూప్‌తేజ్ నగర నాయకులు శ్రీనివాసులరెడ్డి, నరేంద్ర, సాయి, శివ పాల్గొన్నారు.

పర్మినెంట్ చేయాలి

కడప ఎడ్యుకేషన్: డీఎస్సీ–2008లో ఉపాధ్యాయులుగా నియమించిన వారిని పర్మినెంట్ ఉపాధ్యాయులుగా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం కడప జిల్లా పరిషత్తులో 2008 డీఎస్సీ మినిమం టైం స్కేల్ ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రామాంజనేయులు మాట్లాడుతూ 2008 డీఎస్సీనందు రాష్ట్రవ్యాప్తంగా 2193 మందిని మినిమం టైం స్కేల్ ఉపాధ్యాయులుగా నియమించబడ్డారన్నారు. వీరికి గత సంవత్సరం 10 నెలల జీతం మాత్రమే ఇచ్చారన్నారు. వారికి ఇచ్చిన నియామక పత్రంలో పది నెలల జీతం మాత్రమే అని ఎక్కడ సూచించలేదన్నారు. వారికి ప్రభుత్వం 12 నెలల జీతం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వెంకటసుబ్బయ్య, నాయకులు ఆవుల రామచంద్ర, జిల్లా నాయకులు మదన్‌మోహన్‌రెడ్డి, సాగర్, రవిశంకర్, 2008 ఎంటీఎస్ ఉపాధ్యాయులు రామక్రిష్ణారెడ్డి, నాగేందర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన తిరునాల

కమలాపురం : మండల పరిధిలోని పెద్దచెప్పలిలో వెలసిన ఎల్లమ్మ(హేలాంబ) తిరునాల ఘనంగా ప్రారంభమైంది. ఆదివారం ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ మాచునూరు ఇంద్రావతమ్మ ఆధ్వర్యంలో, ధర్మ కర్తల మండలి సభ్యుల పర్యవేక్షణలో భక్తుల సమక్షంలో ఎల్లమ్మను ప్రతిష్ఠించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. పెద్దచెప్పలిలో ప్రముఖ రంగ స్థల నటుడు, నంది అవార్డు గ్రహీత ఎల్.సుబ్బరాయుడు తన బృందంతో కలసి చెప్పిన ఎల్లమ్మ కథ భక్తులను ఆకట్టుకుంది.

ప్రత్యేక పూజలు

చింతకొమ్మదిన్నె: కొత్తపేట–బుగ్గలేటిపల్లి సరిహద్దుల్లోని గంగమ్మతల్లి ఆలయంలో ఆదివారం అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పట్టు వస్త్రాలతో అమ్మవారిని అలంకరించారు. కోర్కెలు తీరిన భక్తులు అమ్మవారికి ముద్దలను ఏర్పాటు చేసి ఆభరణాలను, పట్టు వస్త్రాలను కానుకలుగా సమర్పించారు.ఆలయ చైర్మన్ పార్వతమ్మగారి విశ్వనాథ్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి సురేష్‌కుమార్‌రెడ్డి ఏర్పాట్లు చేశారు.

రేపు వారసత్వ దినోత్సవ ర్యాలీ

కడప కల్చరల్: ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం భారత జాతీయ కళా వారసత్వ పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు సంస్థ జిల్లా చాప్టర్ కన్వీనర్ ఎస్.ఎలియాస్‌రెడ్డి తెలిపారు. ఉదయం 7.15 గంటలకు ఎర్రముక్కపల్లెలోని అమర వీరుల స్మారక స్థూపం వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమై కలెక్టరేట్ ప్రాంగణంలో గల మహావీర్ మ్యూజియం వద్దకు చేరుతుందన్నారు. అలాగే రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ రాయలసీమలోని కొన్ని అరుదైన వారసత్వ కట్టడాల ఫోటోలను ఆవిష్కరించనున్నట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన్‌రాజు తెలిపారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

అట్లూరు : పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని పశుగణాభివృద్ధి సంఘం జిల్లా చైర్మన్ రొండా మాధవరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రాజవోలు సుబ్బారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ మన్నెం మల్లికార్జునరెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని మాడపూరు సచివాలయం పరిధిలో పెద్ద కామసముద్రం గ్రామంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు ఎంత మేర ఆయా కుటుంబాలకు అందుతున్నాయో గుర్తుచేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు పోతిరెడ్డి రెడ్డెయ్య, చిన్నమునిరెడ్డి, శివారెడ్డి, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.



ప్రజలకు బ్రోచర్లను అందజేచేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గ్యాస్ లీక్‌పై మహిళలకు అవగాహన



జాగ్రత్తలు తెలియజేస్తున్న అధికారి రఘునాథ్



గ్యాస్ సిలెండర్ మంట ఆర్పుతున్న మహిళ

ప్రొద్దుటూరు క్రైం : మండల పరిధిలోని గోపవరం గ్రామంలో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గ్యాస్ లీక్ అయినప్పుడు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళలకు అగ్నిమాపకశాఖ అధికారి రఘునాథ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిలో గ్యాస్ లీక్ అయినప్పుడు ఎలక్ట్రికల్ స్విచ్‌లు ఆన్, ఆఫ్ చేయకూడదని తెలిపారు. కిటికీలు, తలుపులు నెమ్మదిగా తీయాలన్నారు. అగ్ని ప్రమాదం జరిగిప్పుడు వెంటనే 101కి సమాచారం ఇవ్వాలన్నారు. అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో..

పోరుమామిళ్ల : పట్టణంలోని అమ్మవారిశాల వీధి, మెయిన్‌బజార్, రాధా అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో ఆదివారం అగ్నిమాపక సిబ్బంది ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక అధికారి వసంతనాయక్ ఆధ్వర్యంలో గ్యాస్, ఎలక్ట్రికల్ ప్రమాదాల గురించి వివరించి, నివారణ మార్గాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. గ్యాస్ లీకేజీతో మంటలు వస్తే ఎలా నివారించాలో చూపించారు.

ఘనంగా ముగిసిన వీరాంజనేయస్వామి తిరునాల

వల్లూరు : మూడు రోజులుగా జరుగుతున్న మండల పరిధిలోని పాపాఘ్ని నగర్ (కట్ట బస్టాపు) వద్ద వెలసిన శ్రీ పాపాఘ్ని వీరాంజనేయస్వామి తిరునాల మహోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. అర్చకులు స్వామి వారికి అభిషేకాలు, ఆకు పూజలను నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన చెక్క భజన ఆకట్టుకుంది.

బండలాగుడు పోటీలు

తిరునాల సందర్భంగా ఆదివారం నిర్వహించిన బండలాగుడు పోటీల్లో వీరపునాయునిపల్లె మండలం తలపనూరుకు చెందిన గంగిరెడ్డి ఎద్దు, కొండాపురం మండలం బేరుదూరుకు చెందిన శ్రీనివాసులు ఎద్దు కలిసి 4360 అడుగులు లాగి మొదటి స్థానంలో నిలిచాయి. కడప మండలం ఖాదర్‌ఖాన్‌కొట్టాలుకు చెందిన భావనశ్రీ ఎద్దులు 4354 అడుగులు లాగి రెండవ స్థానంలో, అనంతపురం జిల్లా యల్లనూరు మండలం చిల్లమకూరుకు చెందిన పుట్లూరు సుదర్శన్ ఎద్దులు 4227 అడుగులు లాగి మూడవ స్థానంలో నిలిచాయి. ప్రొద్దుటూరు మండలం నాగాయపల్లెకు చెందిన విజయ్‌కుమార్‌రెడ్డి ఎద్దులు నాలుగవ స్థానంలో, ఖాదర్‌ఖాన్‌కొట్టాలకు చెందిన భావన శ్రీ ఎద్దు, చెన్నూరుకు చెందిన వేద వంశీరెడ్డి ఎద్దు ఐదవ స్థానంలో, అనంతపురం జిల్లా పెద్ద పప్పూరు మండలం చాగల్లుకు చెందిన వై.ఆదినారాయణ ఎద్దులు ఆరవ స్థానంలో, వల్లూరు చిన్ననాగిరెడ్డిపల్లెకు చెందిన తారకరెడ్డి ఎద్దులు ఏడవ స్థానంలో నిలిచాయి. మొదటి బహుమతిని రూ.30 వేలను ఏపీఎస్ ఆర్‌టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, ద్వితీయ బహుమతి రూ.20 వేలను మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి, మూడవ బహుమతి రూ.15 వేలను నారంగారి శంకర్‌రెడ్డి, నాలుగవ బహుమతి రూ.10 వేలను డీ వెంకటరావు, ఐదవ బహుమతి రూ.8 వేలను ఆది వేమయ్య , ఆరవ బహుమతి రూ.5,016లను గోసుల రమణారెడ్డి, ఏడవ బహుమతి రూ.3, 016 లను ఎల్.బాలగంగయ్య, బయన్న, సర్పంచ్, పాశం పెద్దక్క వితరణగా ఇచ్చారు.

బీఎస్ఎన్ఎల్ అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్: బీఎస్ఎన్ఎల్ అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలని బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని బీఎస్ఎన్ఎల్ ప్రధాన కార్యాలయంలో బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ మహాసభలు, ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ డాట్ పెన్షనర్స్ అసోసియేషన్ మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రతి ఒక్కరూ బీఎస్ఎన్ఎల్ పురోగతికి కృషి చేయాలన్నారు. అనంతరం బీఎస్ఎన్ఎల్ నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కళ్యా సుధాకర్, జిల్లా కార్యదర్శిగా ఆకుల సుబ్బారావు, కోశాధికారిగా జేఎల్ పంతులును ఎన్నున్నారు. అదే విధంగా ఆల్ ఇండియాబీఎస్ఎన్ఎల్ డాట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా సి. సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శిగా సుధాకర్, కోశాధికారిగాబివి సుబ్బయ్యతో పలువురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నామన్నారు. బీఎస్ఎన్ఎల్ ఏజీఎం శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, ప్రభాకర్ రావు పాల్గొన్నారు.